


స్టార్ త్రినేత్రం

PRGI NO: TGTEL/25/A0438

అనుక్షణం అక్షరసత్యం

తెలుగు దినపత్రిక



వరంగల్	సంపుటి : 02	సంచిక : 105	ఎడిటర్ : డి.శివకృష్ణ	ఆదివారం	01-11-2026	పేజీలు : 04	వెల : 2/-
WARANGAL	VOL : 02	ISSUE : 105	EDITOR : D.SHIVAKRISHNA	SUNDAY	01-11-2026	PAGES : 04	PRICE : 2/-

Published From Warangal : Circulated in Hyderabad, Rangareddy, Warangal, Khammam, Nalgonda, Medak, Karimnagar, & TG All Districts

ఖర్గే ఇంట్లో 'మాక్ పార్లమెంట్'..

సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై విపక్షాల 'అభిశంసన తీర్మానం'



స్టార్ త్రినేత్రం, ఢిల్లీ :

ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై విపక్ష 'ఇండియా' కూటమి పక్షాలు వినూత్న నిరసనకు శ్రీకారం చుట్టాయి. పార్లమెంటులో తమకు తగిన అవకాశం దక్కలేదనే కారణంతో, సామాన్య ప్రజలకు కూడా ఈ విషయాలు తెలియాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో మాక్ పార్లమెంట్ నిర్వహించారు. ఈ మాక్ పార్లమెంట్‌కు లోక్‌సభ మాజీ స్పీకర్ మీరా కుమార్ స్పీకర్‌గా వ్యవహరించగా, కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే స్వయంగా పబ్లిక్ ఇంపీచ్‌మెంట్ తీర్మానాన్ని ఖర్గే ప్రవేశపెట్టనున్నారు. దేశంలో ఎన్నికల నిర్వహణ తీరు, ఓట్ల తొలగింపు, ఈవీఎంల విషయంలో సీఈసీ వ్యవహరిస్తున్న తీరు సరిగ్గా లేదని ఖర్గే ఆరోపించారు. దేశానికి స్వాతంత్ర్యం రాగానే మహిళలకు ఓటు హక్కు కల్పించిన ఏకైక దేశం భారత్ అని గుర్తు చేశారు. కుల, మత, పేద, ధనిక భేదం లేకుండా అన్ని వర్గాలకు నాడు కాంగ్రెస్ ఓటు హక్కు కల్పించిందని అన్నారు. ఇప్పుడు బీజేపీ ప్రభుత్వం ఆ ఓట్లను అక్రమంగా తొలగిస్తోందని మండిపడ్డారు. ఎన్నికల నిర్వహణలో అక్రమాలకు పాల్పడిన జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాల్సిందే అని ఈ సందర్భంగా ఖర్గే సహా ఇండియా కూటమి ఎంపీలంతా డిమాండ్ చేశారు.

(మిగతా 2లో..)

కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం..

డీజిల్, ఏటీఎఫ్ ఎగుమతులపై పన్ను పెంపు!

స్టార్ త్రినేత్రం, ఢిల్లీ :

కేంద్ర ప్రభుత్వం డీజిల్, ఎటిఎఫ్ (విమాన ఇంధనం) ఎగుమతులపై విండ్‌ఫాల్ ప్రాఫిట్ టాక్స్ ను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. అదే సమయంలో పెట్రోల్ ఎగుమతులపై ఉన్న పన్నును పూర్తిగా రద్దు (సున్నా) చేసింది. అక్టోబర్ 31 నుంచి అమల్లోకి వచ్చే తదుపరి పక్షం రోజులకు (ఫార్ట్‌నైట్) ఈ కొత్త రేట్లు వర్తిస్తాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.కొత్త రేట్ల ప్రకారం.. విమాన ఇంధనం ఎగుమతులపై లీటరుకు పన్నును రూ. 10.5 నుంచి రూ.11కు స్వల్పంగా పెంచారు. అలాగే డీజిల్ ఎగుమతులపై ప్రత్యేక అదనపు ఎక్సైజ్ సుంకం మరియు రోడ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సెస్ కలిపి లీటరుకు రూ. 8.5 నుంచి రూ. 11.5కు



పెంచారు. మరోవైపు, పెట్రోల్ ఎగుమతులపై లీటరుకు ఉన్న రూ.2.5 పన్నును సున్నాకు తగ్గించారు. అయితే దేశీయ వినియోగం కోసం సరఫరా చేసే పెట్రోల్, డీజిల్‌పై ఉన్న పన్ను రేట్లలో ఎలాంటి మార్పు లేదని స్పష్టం చేశారు.పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో దేశీయంగా ఇంధన లభ్యతను పెంచేందుకు ప్రభుత్వం మొదట మార్చి 27న డీజిల్, ఎటిఎఫ్‌లపై ఎగుమతి సుంకాన్ని విధించి, ప్రతి పక్షం రోజులకు ఒకసారి సవరిస్తూ వస్తోంది. ఆ తర్వాత మే 16 నుంచి పెట్రోల్ ఎగుమతులపై కూడా ఈ పన్నును అమలు చేసింది. అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు పెరగడంతో ఎగుమతిదారులు విపరీతమైన లాభాలు గడించకుండా నిరోధించడంతో పాటు, పశ్చిమాసియా సంక్షోభ సమయంలో దేశీయ మార్కెట్‌లో పెట్రోలియం ఉత్పత్తుల కొరత లేకుండా చూడటమే ఈ విండ్‌ఫాల్ టాక్స్ ముఖ్య ఉద్దేశం.

ప్రభుత్వ ఆస్తులను తక్కువ ధరకు కట్టబెడతారా?

ఐడీబీఐ వ్యాల్యుయేషన్‌పై కేటీఆర్ ఫైర్



స్టార్ త్రినేత్రం, హైదరాబాద్ :

ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రభుత్వ రంగ బ్యాంకులు దేశానికి ఆస్తులని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఐడీబీఐ బ్యాంక్ ప్రైవేటీకరణ, తక్కువ విలువకు కట్టబెట్టేందుకు జరుగుతున్న ప్రయత్నాలపై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ఆయన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ (ట్విట్టర్) వేదికగా ఓ ప్రకటన విడుదల చేశారు.

తక్కువ విలువ కట్టడం ఆందోళనకరం..

ఐడీబీఐ బ్యాంక్ విలువను తగ్గించి చూపిస్తున్నట్లుగా వస్తున్న నివేదికలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని కేటీఆర్ అన్నారు. బిడ్డింగ్ ఆఫర్లు రిజర్వ్ ధర కంటే తక్కువగా వచ్చినప్పుడు, నిబంధనలు, వ్యాల్యుయేషన్ పద్ధతులను ఎందుకు మార్చాల్సి వచ్చిందని ఆయన నిలదీశారు. (మిగతా 2లో..)

ఎల్ నినో ఎఫెక్ట్..

తాగునీటి కోసం మంత్రి సీతక్క కీలక నిర్ణయం

స్టార్ త్రినేత్రం, హైదరాబాద్ :



ఎల్‌నినో ప్రభావంతో తాగునీటి ఎద్దడి తలెత్తే పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రత్యామ్నాయ తాగునీటి ఏర్పాట్ల కోసం ప్రభుత్వం ప్రత్యేక నిధులను మంజూరు చేసిందని మంత్రి సీతక్క తెలిపారు. సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, నిజామాబాద్ జిల్లాల్లో సింగూరు ప్రత్యామ్నాయ తాగునీటి అవసరాల కోసం రూ. 120 కోట్లు, ఇతర జిల్లాల్లో తక్షణ అవసరాల కోసం రూ.కోటి చొప్పున ప్రభుత్వం ఆమోదిం చిందని వెల్లడించారు. ఈ నిధులతో అవసరమైన ప్రత్యామ్నాయ ఏర్పాట్లను వేగవంతం చేసి, ప్రజలకు తాగునీటి సరఫరాలో అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎల్‌నినో నేపథ్యంలో రాష్ట్రంలో తాగునీటి సరఫరా పరిస్థితి, ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై శనివారం ఉదయం మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లతో మంత్రి సీతక్క టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. నీటి ఎద్దడి ఎదురయ్యే ప్రాంతాల్లో స్థానిక వనరులను వినియోగించుకోవడంతో పాటు, అవసరమైన చోట బోరుబావులను అద్దెకు తీసుకోవడం, ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు రవాణా ఏర్పాట్లు చేయాలని సూచించారు.

స్థానిక నీటి వనరులు అందుబాటులో ఉంచాలి:

చేతిపంపులు, సింగిల్ ఫేజ్, త్రీ ఫేజ్ నీటి సరఫరా పథకాలు, బావులు తదితర స్థానిక నీటి వనరులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. మిషన్ భగీరథ సరఫరాలో అంతరాయం ఏర్పడే గ్రామాలు, భూగర్భ జలాలు అడుగంటిన ప్రాంతాలను గుర్తించి, అవసరాలకు అనుగుణంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టాలని స్పష్టం చేశారు. (మిగతా 2లో..)

రాజీనామాలకు సిద్ధం..

దమ్ముంటే ప్రభుత్వం రద్దు చేయండి సీఎం రేవంత్‌కు బండి సంజయ్ చాలెంజ్



స్టార్ త్రినేత్రం, హైదరాబాద్ :

రాష్ట్రంలో అనేక సమస్యలతో ప్రజలు అల్లాడుతుంటే, అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ వాటిని గాలికి వదిలేసి బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని కేంద్రమంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో అధికారపక్షంలోనూ, దేశంలో ప్రతిపక్షంలోనూ ఉన్న కాంగ్రెస్ ప్రజా సమస్యలను పట్టించుకోకపోవడం ఒక రాజకీయ పార్టీకి ఉండాల్సిన లక్షణం కాదని విమర్శించారు. కాంగ్రెస్ ద్వంద్వ విధానాలు, మూర్ఖత్వపు ఆలోచనలు ఎప్పటికీ మారేలా కనిపించడంలేదని మండిపడ్డారు. ప్రజాస్వామ్యానికి మూలస్తంభాల్లాంటి వ్యవస్థలనే లక్ష్యంగా చేసుకుని, విదేశీ నిధులతో విషం కక్కడం ఎంతవరకు సమంజసమని బండి సంజయ్ ప్రశ్నించారు. ప్రజల కష్టాలను పట్టించుకోకుండా రాజకీయ స్వార్థం కోసమే కాంగ్రెస్ పనిచేస్తోందని ఆరోపించారు. (మిగతా 2లో..)

అమిత్ షా తెలంగాణ పర్యటన షెడ్యూల్ ఖరారు..



స్టార్ త్రినేత్రం, హైదరాబాద్ :

కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలంగాణలో నవంబర్ 2వ తేదీన పర్యటించనున్నారు. రాష్ట్రంలో పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొన నున్నారు. ఈ మేరకు అమిత్ షా పర్యటన షెడ్యూల్ ఖరారైంది. 2వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు బేగంపేట విమానాశ్రయానికి ఆయన చేరుకోనున్నారు. బేగంపేట నుంచి కాకతీయ హోటల్‌కు వెళ్లనున్నారు. 4గంటల వరకు కాకతీయ హోటల్‌లో కేంద్ర హోం మంత్రి బసచేయ నున్నారు. 4గంటలకు బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం నుంచి ఎంజే మార్కెట్ వరకు నిర్వహించనున్న ర్యాలీలో అమిత్ షా పాల్గొనను న్నారు. 5 గంటల నుంచి 5:30 వరకు ఎంజే మార్కెట్ వద్ద జరిగే (మిగతా 2లో..)

గులాబీ గూటికి పాత నేతలు?..

కేసీఆర్‌కు కొత్త తలనొప్పి తప్పదా?



స్టార్ త్రినేత్రం, హైదరాబాద్ :

తెలంగాణ రాజకీయాలు మరోసారి ఆసక్తికర మలుపు తిరుగుతున్నాయి. రాబోయే ఎన్నికలను లక్ష్యంగా చేసుకుని ప్రధాన రాజకీయ పార్టీలు ఇప్పటి నుంచే వ్యూహాలకు పదును పెడుతున్నాయి. తాము అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, తీసుకురాబోయే కొత్త పథకాలే వచ్చే ఎన్నికల్లో మాకు విజయాన్ని అందిస్తాయని అధికార కాంగ్రెస్ పార్టీ ధీమా వ్యక్తం చేస్తుండగా.. ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలు అధికార పార్టీకి గట్టి పోటీ ఇచ్చేందుకు రాజకీయ సమీకరణాలపై దృష్టి సారిస్తున్నాయి. అయితే ఈ రాజకీయ పోరులో ఇప్పుడు మరో ఆసక్తికరమైన అంశం తెరపైకి వస్తోంది. గులాబీ గూటికి పాత నేతలు? తిరిగి రాబోతున్నారనే ప్రచారం రాజకీయ వర్గాల్లో చర్చగా మారింది. ఈ ఊహాగానాలే ఇప్పుడు గులాబీ పార్టీలో కొత్త అసమ్మతి మంటలు రేపుతోందా అనే టాక్ వినిపిస్తోంది.

కొండా యూ టర్న్ తో చర్చ:

రాజకీయాల్లో వలసలు కొత్తేమీ కాదు. అధికారంలో ఉన్న పార్టీ నుంచి ప్రతిపక్షంలోకి, ప్రతిపక్షం నుంచి అధికార పార్టీలోకి నేతలు మారడం సహజమే. కానీ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిటెండ్ కేటీఆర్ ను ఉద్దేశించి (మిగతా 2లో..)

స్టార్ త్రినేత్రం PRGI NO: TGTEL/26/A0436 అనుక్షణం అక్షరసహస్రం తెలుగు దినపత్రిక

ఖర్గే ఇంట్లో 'మాక్ పార్లమెంట్'..

(మొదటిపేజీ తరువాయి)

ఈ సమావేశంలో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో పాటు ఇండియా కూటమికి చెందిన పలు పార్టీల ముఖ్య నేతలు కూడా ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రజాస్వామ్యాన్ని, ఎన్నికల వ్యవస్థను కాపాడుకోవడానికి తాము ఈ పోరాటం చేస్తున్నట్లు విపక్ష నేతలు స్పష్టం చేశారు.

గులాబీ గూటికి పాత నేతలు?..

(మొదటిపేజీ తరువాయి)

గతంలో చేసిన వ్యాఖ్యలను మాజీ మంత్రి కొండా సురేఖ ఉపసంహరించుకోవడం రాజకీయంగా ప్రాధాన్యతను సంతరించుకుంది. మంత్రి వర్గం నుంచి ఉధ్వాసనకు గురైన కొండా సురేఖ తిరిగి బీఆర్ఎస్ గూటివైపు చూస్తున్నారని అందులో భాగంగానే ఆమె తన వ్యాఖ్యలను విత్ డ్రా చేసుకుందనే చర్చ తెరపైకి వచ్చింది. ఇదే సమయంలో మరి కొంత మంది అధికార పార్టీకి చెందిన నేతలు సైతం కారు పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న ఈ ప్రచారానికి ఇప్పటివరకు సంబంధిత నేతల నుంచి కానీ, బీఆర్ఎస్ నాయకత్వం నుంచి కానీ అధికారికంగా ధృవీకరించకపోయినా సోషల్ మీడియాలో మాత్రం జోరుగా చర్చ జరుగుతోంది. ఇందులో ఎవరు చేరుతారు ఎవరు చేరరో అనే విషయం అలా ఉంచితే చేరికల అంశం ఇప్పుడు గులాబీ పార్టీలో కొత్త తలనొప్పికి కారణం కాబోతోందా అనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

కష్టకాలంలో పార్టీని వదిలిన వారికి ఇప్పుడు స్వాగతమా?

చేరికల అంశంపై గులాబీ పార్టీ మద్దతుదారుల నుంచి విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. గతంలో పార్టీని వీడిన నేతలకు మళ్లీ పార్టీలో చేర్చుకునే ఆలోచన అధిష్టానానికి ఉంటే అది కష్టకాలంలో పార్టీ కోసం నిలబడిన నాయకులకు ఎలాంటి సందేశం ఇస్తున్నట్లు అనే సందేహాలు గులాబీ పార్టీ సొంత మద్దతుదారులే ప్రశ్నిస్తున్నారు. సోషల్ మీడియా వేదికగా పలువురు పార్టీ మద్దతుదారులు చేస్న?న్న పోస్టులు చర్చనీయాశం అవుతున్నాయి. పార్టీని ఇబ్బంది పెట్టిన వారిని తిరిగి చేర్చుకుంటే ఇంతకంటే దరిద్రం ఇంకొకటి ఉండదంటూ పరుష పదజాలంతో పోస్టులు చేస్తున్నారు.

కేసీఆర్‌కు మరో పరీక్ష:

ఓ వైపు అధికారానికి దూరం మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి దూకుడుతో బీఆర్ఎస్ పార్టీ ప్రస్తుతం అత్యంత క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటోంది. గత ప్రభుత్వం నాటి అంశాలపై దర్యాప్తులు గులాబీ పార్టీని వెంటాడుతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో చేరికల విషయంలో క్యాడర్ సోషల్ మీడియా వేదికగా వ్యతిరేకిస్తుండటం రాబోయే ఎన్నికల నాటికి గులాబీ బాస్ కేసీఆర్‌కు మరో తలనొప్పి వ్యవహారం అనే టాక్ వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో చేరికలను ప్రోత్సహించాలా? లేక పార్టీని కష్టకాలంలో నిలబెట్టిన నాయకులు, కార్యకర్తల మనోభావాలకు ప్రాధాన్యత ఇవ్వాలా? ఈ విషయంలో కేసీఆర్ ఎలాంటి వ్యూహం అమలు చేస్తారు అనేది ఆసక్తిగా మారింది.

ప్రభుత్వ ఆస్తులను తక్కువ ధరకు కట్టబెడతారా?

(మొదటిపేజీ తరువాయి)

ఇక ఐడీబీఐ బ్యాంక్‌కు అత్యంత విలువైన రియల్ ఎస్టేట్ ఆస్తులు ఉన్నాయని అన్నారు. ముఖ్యంగా హైదరాబాద్‌లోని ప్రైమ్ ల్యాండ్స్‌తో సహా కీలక నగరాల్లో ఉన్న బ్యాంక్ ఆస్తుల విలువను సరిగ్గా లెక్కించారా.. లేదా కావాలని తగ్గించి చూపిస్తున్నారా అని ప్రశ్నించారు.

ఉద్యోగుల ఆందోళనల పట్టదా..

ఐడీబీఐ బ్యాంక్ ఉద్యోగులు లేవనెత్తుతున్న న్యాయమైన సందేహాలను, ఆందోళనలను కేంద్ర ప్రభుత్వం ఎందుకు పరిష్కరించడం లేదని కేటీఆర్ నిలదీశారు. ఒక ప్రసిద్ధ ప్రభుత్వ రంగానికి చెందిన నిలకడైన బ్యాంక్‌ను ప్రైవేట్ సంస్థకు కట్టబెట్టే ముందు, కేంద్ర ప్రభుత్వం ఈ ప్రశ్నలకు దేశ ప్రజలకు సూటిగా సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందని అన్నారు. అసలు ఈ విక్రయం విషయంలో కేంద్రానికి ఉన్న తొందర ఏమిటని కేటీఆర్ మండిపడ్డారు.

రాజీనామాలకు సిద్ధం..

(మొదటిపేజీ తరువాయి)

రాజీనామాలకు సిద్ధం.. దమ్ముంటే ప్రభుత్వం రద్దు చేయండి:

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి బండి సంజయ్ బహిరంగ సవాల్ విసిరారు. తెలంగాణలో బ్యాలెట్ పేపర్లతో ఎన్నికలకు వెళ్లేందుకు తాము పూర్తిగా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి నిజంగా దమ్ముంటే వెంటనే ప్రభుత్వాన్ని రద్దు చేసుకుని ఎన్నికలకు రావాలని డిమాండ్ చేశారు. అవసరమైతే బీజేపీకి చెందిన 8 మంది ఎంపీలమంతా తమ పదవులకు రాజీనామా చేయడానికి సిద్ధమని, ఇందుకోసం తమ పార్టీ అధిష్ఠానాన్ని ఒప్పించే బాధ్యత తాను తీసుకుంటానని తెలిపారు. "మా ఎంపీల రాజీనామాలకు మేం సిద్ధం.. మీ ప్రభుత్వాన్ని రద్దు చేసి బ్యాలెట్ ఎన్నికలకు రావడానికి మీరు సిద్ధమా?" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బండి సంజయ్ సవాల్ విసిరారు.

కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలంగాణ పర్యటన షెడ్యూల్ ఖరారు..

(మొదటిపేజీ తరువాయి)

కార్నర్ మీటింగ్‌కు అమిత్ షా హాజరుకానున్నారు. అనతరం 6గంటలకు బేగంపేట విమానాశ్రయం నుంచి ఢిల్లీకి బయలుదేరనున్నారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి 4గంటల వరకు ఉన్న రిజర్వ్ షెడ్యూల్‌లో రాష్ట్రంలోని ప్రముఖులను కేంద్ర హోం మంత్రి కలిసే అవకాశాలు ఉన్నాయి. ఈ సందర్భంగా బీజేపీ తెలంగాణ ముఖ్య నేతలతో కూడా అమిత్ షా భేటీ అయ్యే ఛాన్స్ ఉంది.

తాగునీటి కోసం మంత్రి సీతక్క కీలక నిర్ణయం

(మొదటిపేజీ తరువాయి)



నీటి పొదుపు, ఎల్‌నినో ప్రభావంపై ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలను గ్రామస్థాయికి తీసుకెళ్లాలని మంత్రి సూచించారు. రిజర్వాయర్లలో నీటి నిల్వలను నిరంతరం పర్యవేక్షిస్తూ, ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలని ఆదేశించారు.

రెండు రోజుల్లో పూర్తి చేయాలి:

ఇటీవల హైదరాబాద్, మేడ్చల్, ఖమ్మం, యాదాద్రి సహా పలు ప్రాంతాల్లో కురిసిన వర్షపు నీటిని భూగర్భంలోకి ఇంకేలా చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. తాగునీటి వనరుల వద్ద ఇప్పటికే నిర్మించిన ఇంకుడు గుంతలు, మ్యాజిక్ పిట్లలో నీరు ఇంకేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, పురోగతిలో ఉన్న నిర్మాణాలను రెండు రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ టెలీకాన్ఫరెన్స్‌లో మిషన్ భగీరథ ఇంజనీర్ ఇన్ చీఫ్ కృపాకర్ రెడ్డి, చీఫ్ ఇంజనీర్లు, మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్ విభాగాల సూపరింటెండింగ్ ఇంజనీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

ఒక్క బిల్డర్ కోసం 4 వేల కుటుంబాలను ఇబ్బంది పెడతారా?

కొత్త గెజిట్ రద్దు చేయాలి: మాజీ మంత్రి హరీశ్‌రావు



స్టార్ త్రినేత్రం, హైదరాబాద్ :

ఒక్క బిల్డర్ ప్రయోజనాల కోసం సుమారు 4 వేల కుటుంబాలను ఇబ్బందులకు గురిచేయడం ఏమిటని మాజీ మంత్రి హరీశ్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వం ప్రజల కోనం పనిచేయాలే తప్ప వ్యక్తులు, బిల్డర్ల ప్రయోజనాల కోనం పనిచేయకూడదని హితవు పలికారు. కోకాపేట్‌లో హెచ్ఎండీఏ రోడ్డు నిర్మాణం కోసం చేపట్టిన కొత్త మార్కింగ్‌పై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో మాజీ మంత్రులు హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, శ్రవణ్, రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తిక్‌రెడ్డి తదితరులు నార్సింగి నర్కిల్ వరిధిలోని కోకాపేట్ సెవెన్ హిల్స్ అపార్ట్‌మెంట్ వద్ద పర్యటించి వరిస్థితిని వరిశీలించారు. మార్కింగ్‌తో ప్రభావితమయ్యే కాలనీవాసులతో మాట్లాడి వారి నమన్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. 2013లో వైఎస్ హయాంలో 100 అడుగుల రోడ్డు కోసం మార్కింగ్ ఇచ్చారని, 2018లో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్థానిక హనుమాన్ ఆలయాన్ని కాపాడటంతోపాటు అపార్ట్‌మెంట్లు, ఇళ్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పక్క నుంచి అలైన్‌మెంట్ మార్చి గెజిట్ విడుదల చేశామని తెలిపారు. ప్రస్తుతం ఒక్క బిల్డర్ ప్రయోజనాల కోసం పాత అలైన్‌మెంట్‌ను మార్చి కొత్త గెజిట్ తీనుకొచ్చారని ఆరోపించారు. దీంతో వేలాది కుటుంబాలు నిద్రలేని రాత్రులు గడుపుతున్నాయని, రాధా రియల్టీ వ్యవహారంతో తాము ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు తమ దృష్టికి తీసుకొచ్చారని పేర్కొన్నారు.ా వజాభిప్రాయ సేకరణ నిర్వహించకుండా, పత్రికల్లో ప్రకటన ఇవ్వకుండా కొత్త గెజిట్ ఎలా విడుదల చేస్తారని ప్రశ్నించారు. వెంటనే కొత్త గెజిట్‌ను రద్దు చేసి, గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విడుదల చేసిన పాత అలైన్‌మెంట్‌నే కొనసాగించాలని డిమాండ్ చేశారు.

హైడ్రా, 22ఏ తో ప్రజలకు ఇబ్బందులు

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 24 గంటల విద్యుత్, తాగునీరు అందించామని, కేసీఆర్ ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు నిర్మించి ఇచ్చారని ఈ సందర్భంగా హరీష్ రావు గుర్తుచేశారు. ఇప్పుడు ఆ ఇళ్లకు వెళ్లేందుకు దారి లేకుండా చేస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఆరు లక్షల రూపాయలు ఇస్తేనే డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇస్తామంటే పేదలు అంత డబ్బు ఎక్కడి నుంచి తెస్తారని ప్రశ్నించారు. ప్రస్తుతం కాంగ్రెస్ సర్కారు హైడ్రా, 22ఏ, రోడ్డు అలైన్‌మెంట్ల మార్పుల పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు. హైదర్షాకోట్‌లో మూసీ సుందరీకరణ పేరుతో ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రజలకు బీఆర్ఎస్ అండగా నిలిచిందని, తమ పోరాటంతో ప్రభుత్వం ప్రణాళిక మార్చుకుందని తెలిపారు. అక్కడ రెడ్ మార్కులు తొలగినట్లే కోకాపేట్‌లోనూ బాధితుల ఇళ్లపై ఉన్న మార్కులు తొలగించే వరకు పోరాడతామని భరోసా ఇచ్చారు. ప్రజలంతా ఐక్యంగా ఉండాలని, చట్టపరంగా రక్షణ కల్పించేందుకు బీఆర్ఎస్ అన్ని విధాలా అండగా ఉంటుందని స్పష్టం చేశారు. అర్ధరాత్రి ఫోన్ చేసిన వది నిమిషాల్లో మీ ఇంటి ముందు ఉంటామని, ప్రధాన ప్రతిపక్షంగా ప్రజలకు రక్షణ కవచంలా నిలుస్తామని హామీ ఇచ్చారు.

తన కుటుంబం కోసం రేవంత్ తాపత్రయం: మాజీ మంత్రి సబిత

తన కుటుంబం కోనం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తాపత్రయపడుతున్నారని, పేదలను పట్టించుకోకుండా అవనరం లేకపోయినా కోకాపేటలో రోడ్డును విన్తరించడం ఎంతవరకు నమంజనమని ప్రశ్నించారు. అన్యాయంగా వేలాది ఇళ్లను కూల్చేందుకు రేవంత్ సర్కార్ ప్రయత్నిస్తోందనీ ఈ సందర్భంగా ఆమె ధ్వజమెత్తారు. గతంలో కూడా మూసీ సుందరీకరణ విషయంలో బిఆర్ఎస్ బాధితులకు అండగా ఉందని, ప్రస్తుతం అన్ని విధాలుగా భరోసా ఇస్తుందని ఆమె హామీ ఇచ్చారు. మీరు ధైర్యంగా ఉండాలని సూచించారు. మీకు జరుగుతున్న ఈ అన్యాయంపై ఎంతవరకైనా వెళ్లి పోరాడుతామన్నారు. న్యాయం జరిగే వరకు అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తిక్‌రెడ్డి, పార్టీ నాయకులు, స్థానిక ప్రజలు, మార్కింగ్‌తో ప్రభావితమవుతున్న కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.

ప్రభుత్వం క్రాప్ హాలిడే ప్రకటించలేదు

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

స్టార్ త్రినేత్రం, హైదరాబాద్ :

రాష్ట్రంలో ప్రభుత్వం క్రాప్ హాలిడే ప్రకటించిందంటూ ప్రతిపక్షాలు చేస్తున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని, రైతులను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను మానుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఎల్‌నినో పరిస్థితుల వల్ల వర్ష పాతం, నీటి లభ్యతలో మార్పులు వచ్చే అవకాశం ఉన్నందున, అధిక నీరు అవసరమయ్యే పంటలు వేసి చివరి దశలో రైతులు నష్టపోకూడదనే ఉద్దేశంతో గత ఆరు నెలలుగా ఆరుతడి, సమీకృత పంటల సాగును ప్రోత్సహిస్తున్నట్లు వెల్లడించారు. రైతు వేదికలు, ప్రతి వారం నిర్వహించే 'రైతునేస్తం' కార్యక్రమం ద్వారా భూగర్భ జలాలు, వాతావరణ పరిస్థితులపై రైతులకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ తక్కువ నీటితో సాగయ్యే పంటలపై మార్గనిర్దేశం చేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. ఇప్పటికే రైతు వేదికల ద్వారా సబ్సిడీపై 28,460 క్వింటాళ్ల వేరుశనగ, 26,847 క్వింటాళ్ల శనగలు, 1,369 క్వింటాళ్ల మినుములు, 703 క్వింటాళ్ల పెసలు, 200 క్వింటాళ్ల పొద్దుతిరుగుడు, 174 క్వింటాళ్ల కుసుమ, 148 క్వింటాళ్ల నువ్వుల విత్తనాలను రైతులకు అందజేస్తున్నట్లు స్పష్టం చేశారు.



365 కరువు మండలాల ప్రకటన

ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలను కాపాడేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని, ప్రస్తుతం ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధర కంటే ఎక్కువ ధర లభిస్తోందని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో 365 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించి, వంట నష్టంపై క్షేత్రస్థాయి సర్వేకు ఆదేశాలు ఇచ్చామన్నారు. నవాళ్లను ఎదుర్కొంటున్న సమయంలో రైతులకు ధైర్యం చెప్పాల్సిన ప్రతిపక్షాలు, తప్పుడు ప్రచారాలతో ఆందోళన కలిగించడం సరికాదని హితవు పలికారు. రైతులకు దీర్ఘకాలిక ఆదాయాన్నిచ్చే ఆయిల్‌పామ్ సాగు విస్తీర్ణాన్ని పెంచేందుకు ప్రభుత్వం అవనరమైన ప్రోత్సాహకాలు అందిస్తోందని మంత్రి తుమ్మల తెలిపారు. ఇందుకోసం నర్సరీల వద్ద నవంబర్ నెలకు 10.99 లక్షలు, డిసెంబర్‌కు 6.19 లక్షలు, జనవరికి 5.20 లక్షలు, ఫిబ్రవరికి 4.65 లక్షలు, మార్చి నెలకు 4.18 లక్షల చొప్పున నాణ్యమైన మొక్కలను అందుబాటులో ఉంచామని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

3 | వరంగల్ WARANGAL | సంపుటి: 02 VOL : 02 | సంచిక: 105 ISSUE : 105 | స్టార్ త్రినేత్రం | ఆదివారం SUNDAY | 01-11-2026 01 - 11- 2026 | పేజీలు: 04 PAGES : 04 | వెల: 2/- PRICE : 2/-

రిపోర్టర్ జగన్ కుటుంబానికి అండగా ఉంటాం...

కాంగ్రెస్ నేత మల్‌రెడ్డి అభిషేక్‌రెడ్డి భరోసా...
నోములలో జగన్ భౌతికకాయానికి నివాళి...
కుటుంబ సభ్యులకు ఆర్థికసాయం అందజేత...

స్టార్ త్రినేత్రం, మంచాల:



ఆకస్మికంగా మృతిచెందిన నవతెలంగాణ మంచాల మండల రిపోర్టర్ పల్లాటి జగన్ కుటుంబానికి అండగా ఉంటామని కాంగ్రెస్ నాయకులు మల్‌రెడ్డి అభిషేక్‌రెడ్డి తెలిపారు. జగన్ మృతి విషయం తెలుసుకున్న వెంటనే నోముల గ్రామానికి వెళ్లిన ఆయన... శోకసంద్రంలో ఉన్న కుటుంబసభ్యులను ఓదార్చారు. జగన్ భౌతిక కాయంపై పూలమాల వేసి, నివాళులర్పించారు. తక్షణ ఆర్థికసాయం కింద కొంత మొత్తాన్ని వారి కుటుంబసభ్యులకు అందజేశారు. ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డితో మాట్లాడి, కుటుంబాన్ని ఆదుకుంటామని చెప్పారు. జగన్‌తో అనుబంధాన్ని గుర్తుచేసుకుని, విచారం వ్యక్తం చేశారు.

ఎస్టీ కమిషన్ చైర్మన్ పదవిని ఎరుకల వారికే ఇవ్వాలి

తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం నేతల డిమాండ్



స్టార్ త్రినేత్రం, భువనగిరి:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీ కమిషన్ చైర్మన్ పదవిని ఎరుకల సామాజిక వర్గానికి కేటాయించాలని తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ఏకలవ్య కార్పొరేషన్ చైర్మన్ పదవిని కూడా తక్షణమే ప్రకటించాలని, ఎరుకల సామాజిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో సంఘం జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కూతాడి సురేష్ అధ్యక్షతన ముఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నరసింహ హాజరయ్యారు. ఈ సందర్భంగా కోనేటి నరసింహ, కూతాడి సురేష్ మాట్లాడుతూ... ఎరుకల సామాజిక వర్గం సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిచ్చి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని, తగిన రాజకీయ, నామినేటెడ్ పదవులను కల్పించాలని డిమాండ్ చేశారు.

కృష్ణగోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా సేవా కార్యక్రమాలు

నితిన్ అగర్వాల్ జన్మదినం సందర్భంగా 300 మంది పేద పిల్లలకు అల్పాహార పంపిణీ
వృద్ధాశ్రమంలో 50 మంది వృద్ధులకు అన్నదానం





స్టార్ త్రినేత్రం, వనస్థలిపురం:

సమాజంలో నిస్సహాయులకు, నిరుపేదలకు అండగా నిలవడమే నిజమైన మానవతా దృక్పథమని నిరూపిస్తూ కృష్ణగోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో శనివారం రెండు విభిన్న సేవా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. నితిన్ అగర్వాల్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఆడంబరాలకు దూరంగా, సేవా దృక్పథంతో వేడుకలను జరిపారు. ఈ సందర్భంగా దాదాపు 300 మంది నిరుపేద చిన్నారులకు రుచికరమైన అల్పాహారాన్ని పంపిణీ చేశారు. అనంతరం సేవా సమితి సభ్యులు, చిన్నారుల సమక్షంలో కేక్ కట్ చేసి నితిన్ అగర్వాల్ కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారుల చిరునవ్వులు, అమూల్యమైన ఆశీస్సుల నడుమ ఈ వేడుక అత్యంత ఆనందోత్సాహాల మధ్య సాగింది. అదేవిధంగా, స్థానిక వృద్ధాశ్రమంలోని 50 మంది వృద్ధులకు సేవా సమితి ప్రతినిధులు స్వయంగా అల్పాహారాన్ని వడ్డించారు. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుని, పెద్దల దీవెనలు అందుకున్నారు. ఆప్యాయంగా పలకరించి భోజనం పెట్టడంతో వృద్ధులు సంతోషం వ్యక్తం చేశారు.

సేవా కార్యక్రమాలకు ఆహ్వానం:

ఈ సందర్భంగా కృష్ణగోపాల్ సేవా సమితి ప్రతినిధులు మాట్లాడుతూ... పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు, కుటుంబ సభ్యుల జ్ఞాపకార్థ దినోత్సవాలు లేదా ఇతర శుభకార్యాల సందర్భంగా వృథా ఖర్చులకు స్వస్తి పలికి, ఇలాంటి సేవా మార్గాన్ని ఎంచుకోవాలని పిలుపునిచ్చారు. అభాగ్యులకు, నిరుపేదలకు, వృద్ధులకు అన్నదానం లేదా ఇతర సహాయ సహకారాలు అందించాలనుకునే దాతలు సేవా సమితిని 8106876999 నంబరులో సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు, స్వచ్ఛంద సేవకులు తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాదులోని రాష్ట్రపతి నిలయాన్ని సందర్శించిన కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్ విద్యార్థులు

నేషనల్ యూనిటీ డేసందర్భంగా
పలు కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులు



స్టార్ త్రినేత్రం,వేములవాడ :

వేములవాడలోని కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్ విద్యార్థులు హైదరాబాదులోని రాష్ట్రపతి నిలయాన్ని సందర్శించారు ఈ సందర్భంగా రాష్ట్రపతి నిలయంలోని పలు విభాగాలను సందర్శించి అక్కడ జరిగే ప్రభుత్వ కార్యకలాపా లను అవగాహన చేసుకున్నారు



అనంతరం నేషనల్ యూనిటీ డే నర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినం సందర్భంగా ర్యాలీగా వెళ్లి వన్ ఇండియా వన్ నేషన్ అంటూ నినాదాలు చేస్తూ భారతదేశం ఐక్యతకు నిలయం అని చాటి చెప్పారు అనంతరం నేషనల్ యూనిటీ మీద జరిగిన ఉపన్యాస పోటీలలో కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్ విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటారు. అనంతరం నేషనల్ యూనిటీ మీద జరిగిన చిత్రలేఖన పోటీలలో పాల్గొన్నారు. తదనంతరం రాష్ట్రపతి నిలయం గురించి ఉపాధ్యాయులు అక్కడి సిబ్బంది విద్యార్థులకు అర్థం చేయించారు. విద్యార్థులలో జ్ఞానం పెంచడానికి ఈ ఎడ్యుకేషనల్ టూర్స్ అవసరమవుతాయని వీటి వలన పిల్లలలో జ్ఞానం పెరుగుతుందని కరస్పాండెంట్ నరాల దేవేందర్ అన్నారు విద్యార్థులు అన్ని రంగాలలో ముందుండడానికి ఈ కార్యక్రమాలు తోడ్పడతాయని ప్రిన్సిపల్ దరక్షన్ వస్పియా అన్నారు.

యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌కు విరాళాలు..

డీజీపీకి చెక్కుల అందజేత

స్టార్ త్రినేత్రం, హైదరాబాద్ :



యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌కు రూ.42.5 లక్షల సీఎస్ఆర్ నిధులు జమ అయ్యాయి. ఈ స్కూల్‌కు మూడు కార్పొరేట్ సంస్థల నుంచి రూ.42.5 లక్షల విరాళం అందాయి. కోహినూర్ గ్రూప్‌నకు చెందిన AQ Square Realtors రూ.25 లక్షలను విరాళంగా అందజేశారు. ఈ మేరకు తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్‌కు సంస్థ ప్రతినిధులు చెక్కును ఇచ్చారు. పుజోలానా మెషినరీ ఫ్యాబ్రికేషన్స్ ఎండీ ఆదిత్య పాయ్, ఆర్యన్ ప్రెసిషన్ సంస్థ తరఫున రూ.10 లక్షల విరాళం అందజేశారు. దివ్యశక్తి గ్రూప్ వ్యవస్థాపక డైరెక్టర్ రవీంద్ర కుమార్ అగర్వాల్ రూ.7.5 లక్షలు ఇచ్చారు. విద్యాభివృద్ధికి ముందుకొచ్చిన సంస్థల ప్రతినిధులను డీజీపీ ఆనంద్ అభినందించారు. పోలీసు సిబ్బంది పిల్లల విద్యాభివృద్ధికి ఈ నిధులను వినియోగిస్తున్నట్లు తెలిపారు. సమాజానికి పోలీసు సిబ్బంది అందిస్తున్న సేవలను గుర్తిస్తూ ఆయా సంస్థలు సహకారం అందిస్తున్నాయని డీజీపీ ఆనంద్ పేర్కొన్నారు

హయత్‌నగర్‌లో వైభవంగా బొడ్రాయి (నాభిశిల) ప్రథమ వార్షిక మహోత్సవాలు

హాజరైన ఏఐపీసీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్, రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ మాజీ చైర్మన్ మల్‌రెడ్డి రామ్‌రెడ్డి
ఆధ్యాత్మికతతోనే సమాజంలో శాంతి, ఐక్యత: మధుయాష్కీ



స్టార్ త్రినేత్రం, హయత్‌నగర్:

హయత్ నగర్ ఓల్డ్ విలేజ్ లో హోదనరా గుడి ఉత్సవ ప్రాంగణంలో శ్రీశ్రీశ్రీ బొడ్రాయి (నాభిశిల) ప్రథమ వార్షిక మహోత్సవాలు శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా ప్రారంభమయ్యాయి. రెండు రోజుల పాటు సాగే ఈ వేడుకల తొలిరోజు కార్యక్రమానికి అఖిల భారత ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ (ఏఐపీసీ) జాతీయ చైర్మన్, మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్, తెలంగాణ రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ మాజీ చైర్మన్ మల్‌రెడ్డి రామ్‌రెడ్డి, యాదవ కార్పొరేషన్ వైస్ చైర్మన్ గజ్జి భాస్కర్ యాదవ్‌లతో పాటు పలు రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఉత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం నుంచే వేదపండితుల మంత్రోచ్ఛారణల నడుమ శ్రీ మహాగణపతి పూజ, అఖండ దీపారాధన, స్వస్తి శుద్ధి పుణ్యాహవచనము, పంచగవ్య ప్రాశన, దేవతా స్థాపనము, అగ్ని ప్రతిష్టాపన మరియు విశేష హవనాది కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం పూర్ణాహుతి, వేదాశీర్వచనం జరిగాయి. మధ్యాహ్నం 1:00 గంటకు భక్తులకు భారీ అన్నసంతర్పణ కార్యక్రమం చేపట్టారు.

సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలి: మధు యాష్కీ గౌడ్

ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మధు యాష్కీ గౌడ్ మాట్లాడుతూ... గ్రామాల పరిరక్షణకు, ఊరి క్షేమానికి ప్రతీకగా నిలిచే బొడ్రాయి పండుగను ప్రజలంతా కలిసికట్టుగా నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. భారతీయ సనాతన సంస్కృతి, గ్రామ దేవతల ఆచారాలు మన గ్రామీణ జీవన విధానంలో ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఆధునిక కాలంలో ఎన్ని మార్పులు వచ్చినా మన మూలాలు, సంప్రదాయాలను మర్చిపోకుండా భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. దేవాలయాలు, గ్రామ ఉత్సవాలు సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వాన్ని నింపుతాయని, భక్తిభావంతో కూడిన ఆధ్యాత్మిక చింతనతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, గ్రామం సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఉత్సవాల్లో రెండో రోజైన నేడు మహిళలు సాంప్రదాయబద్ధంగా బోనాలు సమర్పించే కార్యక్రమం ఉంటుందని ఉత్సవ కమిటీ ప్రతినిధులు వెల్లడించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తీర్థప్రసాదాలు స్వీకరించి, అమ్మవారి కృపకు పాత్రులు కావాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బొడ్రాయి ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానిక ప్రముఖులు, మహిళలు, భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు హరిణ వనస్థలి డీర్ పార్క్‌లో 24వ పద్మశాలి దసరా మేళా

రాష్ట్రవ్యాప్తంగా తరలిరానున్న ప్రజాప్రతినిధులు, పద్మశాలి బాంధవులు
ఐక్యతను చాటాలని సంఘం నాయకుల పిలుపు

స్టార్ త్రినేత్రం, వనస్థలిపురం:



పద్మశాలి సమాజ సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా పద్మశాలి సంఘం ఎల్బీనగర్ సర్కిల్ ఆధ్వర్యంలో 24వ పద్మశాలి దసరా మేళాను ఇవాళ అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. వనస్థలిపురంలోని హరిణ వనస్థలి నేషనల్ పార్క్ వేదికగా ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం వరకు ఈ వేడుకలు ఘనంగా కొనసాగనున్నాయి. ఈ వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లు, వివరాలను పద్మశాలి సంఘం నాయకులు శనివారం మీడియాకు వెల్లడించారు.

ఐక్యత, రాజకీయ చైతన్యానికి వేదిక:

ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ...దసరా పండుగ తర్వాత నిర్వహించే ఈ దసరా మేళా తమ కుల బాంధవులందరికీ ఒక పెద్ద పండుగ లాంటిదని పేర్కొన్నారు. సమాజంలో పద్మశాలీల ఐక్యతను చాటడానికి, బలమైన రాజకీయ, సామాజిక ఎదుగుదలకు ఈ దసరా మేళా ఒక గొప్ప వేదికగా దోహదపడుతుందని స్పష్టం చేశారు. ఆధునిక ఉరుకుల పరుగుల జీవితంలో మన బంధుత్వాలు, సంబంధాలు పెంపొందించుకోవడానికి కుటుంబ సమేతంగా ఒకే చోట కలవడం ఎంతో అవసరమన్నారు. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి ఇటీవల ఎన్నికైన సర్పంచులు, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లతో పాటు అన్ని రాజకీయ పార్టీలకు చెందిన పద్మశాలి ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ అనుభవాలు, ఆలోచనలు పంచుకుంటారని వివరించారు. డీర్ పార్క్‌లోని పచ్చని ఆహ్లాదకర వాతావరణంలో రోజంతా కుటుంబ సభ్యులు, పిల్లలతో కలిసి గడిపేలా ఆటల పోటీలు, ఉత్సాహభరిత క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, చిన్నారులకు వినోద వేడుకలు, మహిళా వేదిక వంటి పలు ప్రత్యేక కార్యక్రమాలను రూపొందించినట్లు నిర్వాహకులు తెలిపారు. వచ్చిన ప్రతి ఒక్కరికీ రుచికరమైన సహపంక్తి భోజన వసతి కల్పించినట్లు పేర్కొన్నారు. ఈ మహా సమ్మేళనానికి తెలంగాణ రాష్ట్రంలోని జిల్లా, మండల పద్మశాలి సంఘాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, నేత సహకార సంఘాల ప్రతినిధులు, వివిధ రంగాల ప్రముఖులు, మహిళా విభాగం సభ్యులు తమ కుటుంబ సభ్యులతో సహా పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ 24వ దసరా మేళాను విజయవంతం చేయాలని సంఘం బాధ్యులు పిలుపునిచ్చారు.

దెయ్యాలంటేనే భయపడే రోజులు పోయాయా..

హారర్ జానర్‌కు కొత్త కష్టాలు! హారర్ సినిమాలు ప్రేక్షకులను భయపెట్టడంలో విఫలమవుతున్నాయనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఒకప్పుడు తెలుగు సినిమా పరిశ్రమలో హారర్ సినిమాలకు మంచి ఆదరణ ఉండేది. ముఖ్యంగా చిన్న సినిమాలు కూడా భయపెట్టే కథలతో బాక్సాఫీస్ వద్ద భారీ విజయాలు సాధించేవి. ప్రేక్షకులు థియేటర్లలో భయపడుతూ, ఆసక్తిగా సినిమాలు చూసేవారు. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. హారర్ సినిమాలు ప్రేక్షకులను భయ పెట్టడంలో విఫలమవుతున్నాయనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.



మారుతి దర్శకత్వంలో వచ్చిన 'ప్రేమకథా చిత్రం' తెలుగు హారర్ కామెడీ సినిమాలకు కొత్త ఊపునిచ్చింది. ఈ సినిమా భారీ విజయం సాధించడంతో చాలామంది దర్శకులు హారర్ కామెడీ కథలతో సినిమాలు తెరకెక్కించడం మొదలుపెట్టారు. దెయ్యాలు, భయపెట్టే శబ్దాలు, కామెడీ సన్నివేశాలతో ఎన్నో సినిమాలు వచ్చాయి. కొంతకాలం ఈ ఫార్ములా బాగానే పనిచేసింది. ఇంటర్వెల్, క్లైమాక్స్ లను ముందుగా రాసుకొని తర్వాత కథలను రాస్తే కలిగే ఇబ్బందులు ఇవేనా? కానీ ఇప్పుడు ప్రేక్షకులు ఇలాంటి సినిమాలకు అలవాటు పడిపోయారు. దెయ్యం కనిపించగానే పెద్ద శబ్దాలు చేయడం, అకస్మాత్తుగా భయపెట్టే సన్నివేశాలు చూపించడం వంటి పాత పద్ధతులు ప్రేక్షకులకు కొత్తగా అనిపించడం లేదు. దీంతో భయం కలగాల్సిన చోట నవ్వు వస్తోందనే విమర్శలు కూడా వస్తున్నాయి. మరోవైపు హారర్ సినిమాల్లో కామెడీ ఎక్కువ కావడం కూడా సమస్యగా మారింది. భయపెట్టే సన్నివేశం మధ్యలో అనవసరమైన కామెడీ రావడంతో ప్రేక్షకులు కథలో లీనమవ్వలేకపోతున్నారు. హారర్ సినిమాలకు బలమైన కథ, ఉత్కంఠ వాతావరణం చాలా అవసరం. శ్రీశైలం =ఘన – 'పుష్పకర్మ'.. అసలు గేమ్ స్టార్ట్ చేసిన జోడీ ూనజవతీఅంవఎవత్ పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కిన ది రాజా సాబ్ వంటి సినిమాల విషయంలో కూడా హారర్ అంశాలు ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోయాయి. అయితే హారర్ జానర్‌కు ప్రేక్షకులు పూర్తిగా దూరమయ్యారని చెప్పలేం. 'మసూద', 'విరూపాక్ష' వంటి సినిమాలు మంచి కథ, మిస్టరీ, భయపెట్టే వాతావరణం ఉంటే ప్రేక్షకులు ఆదరిస్తారని నిరూపించాయి. ప్రస్తుతం ప్రేక్షకులు హాలీవుడ్ హారర్ సినిమాలు, కొత్త తరహా థ్రిల్లర్లను కూడా చూస్తున్నారు. అందుకే తెలుగు దర్శకులు పాత ఫార్ములాలను పక్కనపెట్టి కొత్త కథలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. నిజంగా భయపెట్టే కథలు, బలమైన స్క్రీన్‌ప్లే, అద్భుతమైన సాంకేతిక విలువలు ఉంటే హారర్ సినిమాలకు మళ్లీ మంచి రోజులు వచ్చే అవకాశం ఉంది. ఒకప్పుడు హిట్ జానర్‌గా నిలిచిన హారర్ సినిమాలు మళ్లీ ప్రేక్షకులను థియేటర్లకు రప్పిస్తాయా అనేది చూడాలి.

44 వయసు అంటే నమ్మేదెలా శ్రీయా?

తాజాగా శ్రియా శరణ్ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేసిన కొత్త ఫోటోషూట్ సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. భారతీయ చలనచిత్ర పరిశ్రమలో చాలామంది కథానాయికలు విదేశీ మోడల్స్ లేదా విదేశీ క్రీడాకారులను పెళ్లాడి వ్యక్తిగత జీవితంలో స్థిరపడిన సందర్భాలు ఉన్నాయి. అయితే అందులో కొన్ని బంధాలు ఆశించిన స్థాయిలో కొనసాగక ముగిసిపోవడం చూశాం. కానీ దానికి భిన్నంగా సీనియర్ కథానాయిక శ్రియా శరణ్ ఒక విదేశీ క్రీడాకారుడిని వివాహం చేసుకుని ఎంతో సంతోషకరమైన కుటుంబ జీవితాన్ని గడుపుతున్నారు. పెళ్లయి ఒక పాపకు తల్లి అయినా వ్యక్తిగత బాధ్యతలను నెరవేరుస్తూనే తన గ్లామర్ అండ్ యాక్టింగ్ కెరీర్‌ను అద్భుతంగా బ్యాలెన్స్ చేయడం అందరినీ ఆకట్టుకుంటోంది. తాజాగా శ్రియా శరణ్ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేసిన కొత్త ఫోటోషూట్ సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. ఈ ఫోటోషూట్‌లో



శ్రియ తన బిగి అందాలను ప్రదర్శిస్తూ అభిమానుల్లో హుషారు పెంచారు. ప్రత్యేకమైన డిజైనర్ శారీకి తగ్గట్టుగానే క్రిస్టల్స్.. గోల్డెన్ జరీ లుక్‌తో మెరిసిపోతున్న ఆ బ్లౌజ్ నెటిజన్లను ఎంతగానో ఆకట్టుకుంటోంది. పెళ్లై పిల్లలు ఉన్నా శ్రియలో చెక్కుచెదరని రూపాన్ని, ఫిట్‌నెస్‌ను చూసి నెటిజన్లు ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు. అంతేకాదు శ్రీయ అందానికి ఫిదా అయిపోయిన అభిమానులు అప్పుడే 44 వయసు అంటే నమ్మేదెలా? అంటూ కాంప్లిమెంట్లు ఇస్తున్నారు. దాదాపు పాతికేళ్ల క్రితం ఇష్టం సినిమాతో తెలుగు తెరపై అడుగుపెట్టిన శ్రీయ ఇప్పటికీ తన అందాన్ని అంతే క్లాసీగా మెయింటెయిన్ చేయడం ఆశ్చర్యపరుస్తోందని అభిమానులు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ ప్రత్యేకమైన ఈవెంట్ లుక్ వెనుక పెద్ద ఫ్యాషన్ టీమ్ శ్రమ ఉందనే చెప్పాలి. ఐటిఆర్ హెచ్ రిధి బన్సాల్ బ్రాండ్‌కు చెందిన దుస్తులను ప్రముఖ స్టైలిస్ట్ మోహిత్ రాయ్, నన్నికా భూప్తాని ఎంతో ఆకర్షణీయంగా స్టైలింగ్ చేశారు. దీనికి జకార్తీ జ్యువెలరీ అందించిన ఆభరణాలు మరింత శోభను తెచ్చాయి. ఈ అద్భుతమైన ఫోటోలను పోస్ట్ చేస్తూ తనకు సహకరించిన స్టైలింగ్ అండ్ మేకప్ టీమ్‌కు శ్రియ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. కేవలం గ్లామరస్ ఫోటోషూట్‌లకే పరిమితం కాకుండా. పెళ్లి తర్వాత కూడా శ్రియ వరుస సినిమాలతో రీ-ఎంట్రీ ఇచ్చి బాక్సాఫీస్ వద్ద తన సత్తా చాటుతున్నారు. ఇటీవల తేజ సజ్జా కథానాయకుడిగా కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో వచ్చిన సోషియో-ఫాంటసీ మూవీ -మిరాయ్-లో శ్రియ అంబికా ప్రజాపతిగా కీలక పాత్రలో కనిపించి మెప్పించారు. భారీ విజువల్ ఎఫెక్ట్స్‌తో వచ్చిన ఈ పాన్-ఇండియా చిత్రం థియేటర్లలో ఘనవిజయం సాధించింది. అలాగే బాలీవుడ్‌లో అజయ్ దేవగణ్ సరసన నందిని సల్గాంకర్ గా నటించిన హిట్ ఫ్రాంచైజ్ -దృశ్యం 3- ఇటీవలే విడుదలై బాక్సాఫీస్ వద్ద బంపర్ హిట్ కొట్టింది. తమిళంలో కార్తీక్ సుబ్బరాజ్-సూర్య కాంబినేషన్ మూవీ -రెట్రో- లో లవ్ డిటాక్స్ స్పెషల్ సాంగ్‌తో అలరించిన శ్రియ, కార్తిక్ నరేన్ దర్శకత్వంలో అరవింద్ స్వామితో కలసి -నరగాసూరన్- అనే చిత్రంలోనూ నటించారు. వీటితో పాటు డిస్నీప్లస్ హాట్‌స్టార్‌లో కరణ్ జోహార్ నిర్మించిన -షోటైమ్- వెబ్ సిరీస్ ద్వారా డిజిటల్ స్పేస్‌లోకి అడుగుపెట్టి ఓటీటీలోనూ మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.

'పుష్పకర్మ'.. అసలు గేమ్ స్టార్ట్ చేసిన జోడీ


చైతూ ఇప్పటివరకు చేసిన సినిమాలతో పోలిస్తే 'పుష్పకర్మ' కోసం భారీ బడ్జెట్ ఖర్చు చేస్తున్నారు. పైగా ఇది రెగ్యులర్ లవ్ స్టోరీ కాదు. ఒక సినిమా కోసం రెండేళ్లు కష్టపడ్డాక, దాని గురించి ప్రేక్షకులకు చెప్పడానికి నెల రోజులే మిగిలితే మామూలు ప్రమోషన్లు సరిపోవు. బాక్సాఫీస్ వద్ద సినిమా క్లిక్ కావాలి అంటే ప్రమోషన్ గేమ్ లో తప్పకుండా క్లిక్కవ్వల్సిందే. ఇక నాగచైతన్య 'పుష్పకర్మ' టీమ్ ఇప్పుడు అదే పరిస్థితిలో ఉంది. ఇంతకాలం పోస్టర్లు, చిన్న అప్‌డేట్స్‌కే పరిమితమైన చిత్రబృందం ఒక్కసారిగా బయటకు వచ్చింది. లేటెస్ట్ గా చైతూ, మీనాక్షి చౌదరి కలిసి ప్రమోషన్లకు హాజరయ్యారు. ఇద్దరూ ట్రెడిషనల్ దుస్తుల్లో కెమెరాల ముందు కనిపించారు. కానీ ఈసారి వాళ్లు చేస్తున్న ప్రచారంలో ఓ ప్రత్యేకత కనిపిస్తోంది. సినిమా భారీగా తీశామని చెప్పే బదులు, షూటింగ్ జరిగిన ప్రదేశాన్నే మీడియాకు చూపిస్తున్నారు. ఇటీవల విలేకరులను 'వృషకర్మ' సెట్స్‌కు తీసుకెళ్లారు. అక్కడ యాభై రోజులు కష్టపడి నిర్మించిన బ్రహ్మగిరి గుహను పరిచయం చేశారు. మూడు భాగాలుగా ఉన్న ఈ సెట్‌లో కీలక సన్నివేశాలు తీశారు. ఇందులో చిత్రీకరణ ఎలా జరిగిందో మీడియాకు వివరించారు. గ్రాఫిక్స్‌తో సరిపెట్టకుండా నిజంగా గుహ నిర్మించడం వెనుక ఎంత పని జరిగిందో చూపించే ప్రయత్నమిది. చైతూ ఇప్పటివరకు చేసిన సినిమాలతో పోలిస్తే 'పుష్పకర్మ' కోసం భారీ బడ్జెట్ ఖర్చు చేస్తున్నారు. పైగా ఇది రెగ్యులర్ లవ్ స్టోరీ కాదు. పురాణాల నేపథ్యం, రహస్యాలు, సాహసాలతో కూడిన సినిమా. ప్రేక్షకులకు కథ ఏ తరహాలో ఉండబోతోందో అర్థమయ్యేలా చేయడానికి ఒక్క పోస్టర్ సరిపోదు. అందుకే విడుదలకు ముందే ఈ భారీ మేకింగ్‌ను చూపించడం మొదలుపెట్టారు. 'తండేల్'లో మత్స్యకారుడిగా కనిపించిన చైతూ, ఇప్పుడు పూర్తిగా భిన్నమైన పాత్రలోకి వెళ్లారు. మరోవైపు 'విరూపాక్ష'తో మంచి విజయం అందుకున్న కార్తీక్ దండు దర్శకత్వం వహిస్తున్నారు. ఆయనకు 'విరూపాక్ష' తర్వాత ఇది రెండో సినిమా. గత సినిమాలో భయాన్ని, రహస్యాన్ని బాగా ఉపయోగించుకున్న దర్శకుడు ఈసారి మరింత పెద్ద కథను ఎంచుకున్నారు. ఇద్దరికీ ఈ సినిమా కెరీర్‌లో కొత్త తరహా ప్రయత్నం కావడంతో ప్రేక్షకుల అంచనాలు కూడా మారాయి. అద్భుతానికి శ్రీకారం చుడుతున్న సుకుమార్ నిర్మాతల వైపు నుంచి కూడా పెద్ద ప్లానింగ్ జరుగుతోంది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక థియేట్రికల్ హక్కులను దిల్ రాజు సంస్థ తీసుకుంది. సుకుమార్ రైటింగ్స్, శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర కలిసి సినిమాను



నిర్మిస్తున్నాయి. డిజిటల్, శాటిలైట్ హక్కులు కూడా జీ సంస్థ తీసుకుంది. భారీ స్థాయిలో బిజినెస్ జరుగుతున్నప్పుడు ప్రమోషన్లు చివరి వారానికి వదిలేయడం కష్టం. అందుకే నవంబర్ అంతా ప్రచార కార్యక్రమాలు నిర్వహించేందుకు టీమ్ సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఇక కథలో చైతూ, మీనాక్షితో పాటు మరికొన్ని ముఖ్యమైన పాత్రలు హైలెట్ కానున్నాయి. మీనాక్షి పురావస్తు పరిశోధకురాలిగా, జయరామ్ ప్రొఫెసర్ రంగనాథ్‌గా కనిపించనున్నారు. 'లాపతా లేడీస్' ఫేమ్ స్పర్శ్ శ్రీవాస్తవ విలన్‌గా నటిస్తున్నారు. 'విరూపాక్ష'కు పనిచేసిన అజనీష్ లోక్‌నాథ్ మరోసారి కార్తీక్‌తో కలిశాడు. ఇక సినిమాలోని పాత్రలను ఒక్కొక్కటిగా ప్రేక్షకులకు పరిచయం చేసే అవకాశం ఉంది. డిసెంబర్ 4న సినిమా విడుదల కానుండగా, అంతకుముందు వచ్చే ట్రైలర్‌తో ఈ మిస్టరీ కథపై మరింత క్లారిటీ రానుంది.

రామ్ చరణ్ సినిమాలో అచ్చ తెలుగు అమ్మాయి..


అద్భుతానికి శ్రీకారం చుడుతున్న సుకుమార్ ఈ సినిమాలో హీరోయిన్‌గా అచ్చ తెలుగు అమ్మాయి సాత్విక వీరవల్లి పేరు వినిపించడం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. టాలీవుడ్‌లో అచ్చ తెలుగు అమ్మాయిలకు హీరోయిన్‌గా అవకాశాలు రావడం చాలా అరుదుగా కనిపిస్తోంది. ముఖ్యంగా పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కే భారీ సినిమాల్లో తెలుగు అమ్మాయిలను హీరోయిన్‌గా తీసుకోవడం మరింత ప్రత్యేకమైన విషయం అని చెప్పాలి. ఇప్పుడు దర్శకుడు సుకుమార్ అలాంటి ఒక మంచి ప్రయత్నం చేస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. రామ్ చరణ్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కనున్న =జ17 సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. రంగస్థలం వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత ఈ ఇద్దరి కలయికలో సినిమా వస్తుండటంతో అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాలో హీరోయిన్‌గా అచ్చ తెలుగు అమ్మాయి సాత్విక వీరవల్లి పేరు వినిపించడం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. సాత్విక వీరవల్లి ఆకాశంలో ఒక తార సినిమాతో హీరోయిన్‌గా పరిచయం



కానుంది. ఆమె నటించిన మొదటి సినిమా ఇంకా విడుదల కాకముందే రామ్ చరణ్ వంటి స్టార్ హీరో సినిమాలో అవకాశం రావడం నిజంగా పెద్ద విషయమే. ఈ వార్త నిజమైతే సాత్విక కెరీర్‌కు ఇది గొప్ప మలుపుగా మారే అవకాశం ఉంది. గతంలో తెలుగు సినిమా పరిశ్రమలో సావిత్రి వంటి అచ్చ తెలుగు నటీమణులు స్టార్ హీరోయిన్లుగా ఎదిగారు. తమ నటనతో ప్రేక్షకుల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు. ఆ తర్వాత కాలంలో తెలుగు సినిమాల్లో ఇతర భాషల హీరోయిన్లకు ఎక్కువ అవకాశాలు వచ్చాయి. రష్మిక మందన్న, సమంత, నయనతార వంటి హీరోయిన్లు స్టార్ ఇమేజ్ సంపాదించుకున్నారు. ఇప్పుడు మళ్లీ తెలుగు అమ్మాయిలకు పెద్ద సినిమాల్లో అవకాశాలు రావడం మంచి పరిణామమనే చెప్పాలి. ముఖ్యంగా సుకుమార్ లాంటి స్టార్ దర్శకుడు కొత్త అమ్మాయిని ఎంపిక చేయడం పరిశ్రమలో కొత్త మార్పుకు నాంది కావచ్చు. =జ17 హీరోయిన్‌గా సాత్విక పేరు అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. నవంబర్ 1న జరగనున్న సినిమా పూజా కార్యక్రమంలో దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. డిసెంబర్ నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం అయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఒకవేళ ఈ వార్త నిజమైతే సాత్వికకు ఇది భారీ అవకాశం. అచ్చ తెలుగు అమ్మాయిని పాన్ ఇండియా సినిమాలో హీరోయిన్‌గా పరిచయం చేయడం ద్వారా సుకుమార్ కొత్త ప్రతిభకు పెద్ద వేదిక కల్పించినట్లే అవుతుంది. మరి ఈ సినిమా ఎలాంటి సక్సెస్ సాధిస్తుందో వేచి చూడాలి.

దుల్కర్ రీసెంట్ ప్లాప్ 'ఐమ్ గేమ్' కి ఓటిటి డేట్ వచ్చేసింది.. ఎప్పుడు ఎందులో అంటే!

మలయాళ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో దుల్కర్ సల్మాన్ ప్రస్తుతం తెలుగు సహా ఇట భాషల్లో కూడా పలు సినిమాలు చేస్తూ బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. అయితే రీసెంట్ గా దుల్కర్ నుంచి వచ్చిన ప్లాప్ సినిమానే 'ఐమ్ గేమ్'. దర్శకుడు నహస్ హిదయత్ తెరకెక్కించిన ఈ ఇంట్రెస్టింగ్ ఫాంటసీ సినిమా గ్యాంబ్లింగ్ నేపథ్యంలో వచ్చి ప్లాప్ గానే మిగిలిపోయింది. పాన్ ఇండియా లెవెల్లో ప్లాన్ చేసిన ఈ చిత్రం ఇప్పుడు ఫైనల్ గా ఓటిటి ఎంట్రీకి సిద్ధం అయ్యింది. ఈ సినిమా స్ట్రీమింగ్ హక్కులు జియో హాట్ స్టార్ వారు సొంతం చేసుకోగా అందులో ఈ సినిమా రానున్న నవంబర్ 6 నుంచి స్ట్రీమింగ్ కి అందుబాటులో ఉంటుంది అని కన్ఫర్మ్ చేశారు. ఇక ఇందులో కూడా పాన్ ఇండియా భాషల్లోనే ఈ సినిమా వస్తున్నట్టు కూడా ఖాయం చేశారు. సో అప్పుడు ఎవరైనా ఈ సినిమా మిస్ అయితే ఇప్పుడు చూడొచ్చు. ఈ సినిమాకి జాక్స్ బిజోయ్ సంగీతం అందించగా కయాదు లోహర్ హీరోయిన్ గా నటించింది. అలాగే దుల్కర్ నిర్మాణం కూడా వహించాడు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY DHEEKONDA SHIVAKRISHNA, PRINTER TELUKALA BHASKAR REDDY, PRINTED AT RAINBOW OFFSET PRINTERS, 6-8-142, SAGARA VEEDHI CHOWRASTHA, HANUMAKONDA, WARANGAL, TELANGANA-506001. PUBLISHED AT: H.NO: 7-37, ZAFFERGADH ROAD, WARDHANNAPET, WARANGAL, TELANGANA- 506313.
EDITOR: DHEEKONDA SHIVAKRISHNA. PRGI NO: TGTEL/25/A0438, CELL: 9700950084, 9948206302, email: startrinethram28@gmail.com